www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 18 | జనవరి | 2026
పేజీలు : 8

## సిపిఐ శతాబ్ది సభకు సర్వం సిద్ధం






ప్రజాపక్షం/ ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు సర్వం సిద్ధమైంది. జనవరి 18న ఆదివారం ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరగనుంది. ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ బహిరంగ సభకు ఆహ్వాన సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

### -కదులుతున్న అరుణ సైన్యం

ఖమ్మం జిల్లాలో ఇంత వరకు ఏ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో సభను నిర్వహించేందుకు ఆహ్వాన సంఘం తగు ఏర్పాట్లు చేస్తుంది. 60 అడుగుల డిజిటల్ వేదికను తయారు చేసింది. సుదూర ప్రాంతం నుంచి కూడా వేదిక కనిపించే మిగతా 2లో..

## కమ్యూనిజం అజరామరం

**-కమ్యూనిస్టుల పోరాట ఫలితమే సంక్షేమ ఫలాలు**
**-వామపక్ష ఐక్యత అనివార్యం**
**-ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటం**
**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**



**ప్రజాపక్షం/ఖమ్మం :** కమ్యూనిజం అజరామరమని సమాజంలో ఆర్థిక అంతరాలు కొనసాగినంత కాలం ప్రజా పోరాటాలు కొనసాగుతాయని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. ప్రజలను చైతన్యం పర్చడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూనే ఉంటామని ఆయన స్పష్టం మిగతా 2లో..


సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు బహిరంగ సభకు
విచ్చేయుచున్న వారికి
స్వాగతం - సుస్వాగతం





CENTENARY OF STRUGGLES & SACRIFICES

వందేళ్ల ప్రస్థానం.. మడిమ తిప్పని పోరాటాలు..
అపూర్వ పోరాట విజయాలు..
నిత్యం జనపక్షం - ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
ప్రజా పోరాటాలకు పున:రంకితమవుతూ రెండవ శతాబ్దంలోకి అడుగిడిన సందర్భంగా జరుగుతున్న బహిరంగ సభకు విచ్చేయుచున్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు, కమ్యూనిస్టు పార్టీ అభిమానులందరికీ
స్వాగతం.. సుస్వాగతం

ఆహ్వాన సంఘం :
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)

# కమ్యూనిజం అజరామరం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఖమ్మంలో ఆదివారం జరగనున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సిపిఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మంలో జరుపుకోవడం ద్వారా ప్రజా ఉద్యమం మరింత బలపడుతుందన్నారు. ఇది ఒక చారిత్రిక ఘటనగా నిలిచిపోతుందన్నారు. యువతకు వందేళ్ల పోరాట ఘట్టాలను తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు సంసిద్ధులను చేసేందుకు ఈ చారిత్రిక సభ దోహదపడుతుందని కూనంనేని ఆశాభావం వ్యక్తం చేశారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఒక మంచి కదలిక వచ్చిందని కమ్యూనిజం పురోగమనానికి ఈ శతాబ్ది ఉత్సవాలు దోహదపడతాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు భావజాలం పెరుగుతుందని పెట్టుబడి దారి దేశాల్లో సైతం ఎర్ర జెండాలు రెపరెపలాడుతున్నాయన్నారు. ప్రజలంతా సమాన హక్కులు అనుభవించాలని పోరాడుతున్న కమ్యూనిస్టులను ప్రజలు ఆదరిస్తారన్నారు. ఎన్నికల తీరు మారిపోయిందని అందుకే ఓట్లు, సీట్ల విషయంలో వెనకబడిపోయామని కూనంనేని తెలిపారు. ఎన్నికలు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ ప్రస్తానంలో ఒక చిన్న ఘట్టం మాత్రమేనని పొత్తులు కూడా కేవలం రాజకీయ ఎత్తుగడలు తప్ప శాశ్వతం కాదన్నారు. ప్రజా ఉద్యమ నిర్మాణం పార్టీ విస్తృతి లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంలో బిజెపి తీరు చూస్తుంటే దొంగే దొంగ అని అరిచిన చందంగా ఉందని దేశానికి ద్రోహం చేస్తూ దేశభక్తులుగా చెలామణి అవుతున్నారని ఆయన ఆరోపించారు. దేశ భక్తి మాటున బిజెపి ఈ దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచిపెడుతుందన్నారు. రాష్ట్రంలో ఒక పక్క మిత్రపక్షంగా ఉంటూనే మరో పక్క ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని ప్రజల పక్షానే నిరంతరం పనిచేస్తామని ఆయన తెలిపారు. పెరుగుతున్న నిరుద్యోగం, వ్యవసాయ రంగ సంక్షోభం, హరించబడుతున్న కార్మిక హక్కులు, పెరుగుతున్న ఆర్థిక అంతరాలు వీటి నేపథ్యంలో కమ్యూనిస్టులు మరింత బలపడనున్నారని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం వేదికగా జరిగే సభ భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ పునర్ నిర్మాణం, పురోగమనానికి పునాదిగా నిలుస్తుందని కూనంనేని తెలిపారు.






**సర్వం సిద్ధం : బాగం**

ఖమ్మంలో ఆదివారం జరిగే శతాబ్ది ఉత్సవ సభకు అన్ని ఏర్పాట్లు భారీగానే జరిగాయని ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. మూడు ర్యాలీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఏడాది కాలంగా జరుగుతున్న ఉత్సవాలు ముగించుకుని భవిష్యత్తు ఉద్యమాలకు సంసిద్ధులమవుతామన్నారు. త్యాగాలతో పునితమైన ఖమ్మంలో సభ జరగడం సముచితమని భావించి ఇక్కడ ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సభకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హాజరై సందేశమిస్తారని హేమంతరావు తెలిపారు. సిపిఐ అగ్రనాయకత్వం పాల్గొంటుందని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మీడియాతో మాట్లాడుతూ ఉద్యమానికి ఊపిరులూదిన ఖమ్మంలో సభలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఖమ్మంలో ప్రతి గ్రామానికి ఓ చరిత్ర ఉందని ఇటీవల కాలంలో ఎన్నడులేని రీతిలో ప్రజలు ఖమ్మంకు తరలి రానున్నారన్నారు. ఖమ్మం చరిత్రలో ఈ సభ ఒక మైలురాయిగా నిలవనుందని సురేష్ తెలిపారు. సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె. నా రాయణ, జాతీయ కార్యదర్శులు కె. ప్రకాష్‌బాబు, మీడియా అకాడమి ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి తదితరులతో కలిసి సభా వేదికను పరిశీలించారు.

# సిపిఐ శతాబ్ది సభకు సర్వం సిద్ధం








(మొదటిపేజీ తరువాయి)

రీతిలో ఏర్పాట్లు చేశారు. కళాశాల మైదానంలో విద్యుత్ దీపాలు అమర్చారు. 40 వేల మంది కూర్చునేవిధంగా కుర్చీలను ఏర్పాటు చేశారు. ముందు భాగంలో జనసేవాదళ్ మహిళలు, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నగరం మొత్తం ఎర్ర తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రదర్శకులు ఇబ్బందులు పడకుండా దారి పొడవునా మంచినీటి సౌకర్యం కల్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, ఆహ్వాన సంఘ బాధ్యులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

**మూడు ప్రదర్శనలు :**

సిపిఐ శతాబ్ది సభ సందర్భంగా ఖమ్మంలో మూడు వైపుల నుంచి ప్రదర్శనలు రానున్నాయి. మొదటి ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి బయలుదేరుతుంది. ఈ ప్రదర్శనలో ముందు భాగాన రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జనసేవాదళ్ కార్యకర్తల కవాతు ప్రారంభమవుతుంది. కవాతు వెనక కళాకారుల ప్రదర్శన ఆ తర్వాత బంజారా, కోయ నృత్యాలు, డప్పు దళాలు, వృత్తి సంఘాల ప్రదర్శన ఉంటుంది. దీనికి బాగం హేమంతరావు నేతృత్వం వహిస్తారు. రెండవ ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమవుతుంది. వైరా రోడ్డు మీదుగా వచ్చే వాహనాల ద్వారా వచ్చిన ప్రజలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ ప్రదర్శనకు డి. రాజా, కూనంనేని సాంబశివరావు, ఎస్‌కె సాబీర్‌పాషా, జమ్ముల జితేందర్‌రెడ్డి నేతృత్వం వహిస్తారు. మరో ప్రదర్శన ఖమ్మం నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమవుతుంది. ఈ ప్రదర్శనలో ఉమ్మడి వరంగల్, నల్లగొండ, పాలేరు నియోజకవర్గాలతో పాటు రైళ్ల ద్వారా వచ్చిన కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ ప్రదర్శనకు ఏపి రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, మహ్మద్ మౌలానా, దండి సురేష్ తదితరులు నేతృత్వం వహిస్తారు.

**సభకు హాజరుకానున్న కేంద్ర నాయకత్వం :**

బహిరంగ సభకు కేంద్ర కౌన్సిల్ సభ్యులు, కార్యవర్గ, కార్యదర్శి వర్గ సభ్యులు హాజరుకానున్నారు. జాతీయ కార్యదర్శి డి. రాజా, అమర్‌జిత్ కౌర్, బికె టాంగో, రామకృష్ణ పాండా, అనిరాజా, గిరిశర్మ, కె. ప్రకాష్‌బాబు, సందోష్‌కుమార్, సంజయ్‌కుమార్, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ హాజరుకానున్నారు.

**రెండు గంటలకు ప్రదర్శన :**

ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం మూడు గంటలకు ఎస్‌ఆర్‌అండ్‌బిజిఎన్‌ఆర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. ఈ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజాతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు పాల్గొనే అవకాశం ఉంది.

## సత్తుపల్లి మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వ్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్ అయింది. అదే విధంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 23 వార్డుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అత్యధికంగా 12 వార్డులు జనరల్, జనరల్ మహిళలకు రిజర్వేషన్ కావడం విశేషం.7 వార్డులు బీసీ, బీసీ మహిళలకు, మరో 3 వార్డులలో ఎస్సీ మహిళలకు, 1 వార్డు ఎస్‌టీ కి రిజర్వ్ అయ్యాయి. సత్తుపల్లి మున్సిపాలిటీలో వార్డుల వారీగా 1వ వార్డు జనరల్, 2వ వార్డు అన్ రిజర్వ్ మహిళ, 3వ వార్డు ఆన్ రిజర్వ్ మహిళ, 4వ వార్డు బీసీ, 5వ వార్డు బీసీ, 6వ వార్డు ఆన్ రిజర్వ్ మహిళ, 7వ వార్డు అన్ రిజర్వ్ మహిళ, 8వ వార్డు జనరల్, 9వ వార్డు ఎస్టి, 10వ వార్డు ఎస్సీ, 11వ వార్డు జనరల్, 12 వ వార్డు ఎస్సీ మహిళ, 13వ వార్డు బీసీ మహిళ, 14. ఆన్ రిజర్వ్, 15 వ వార్డు బీసీ 16 వ వార్డు ఎస్సీ, 17వ వార్డు అన్ రిజర్వ్ మహిళ, 18వ వార్డు జనరల్ మహిళ, 19 ఆన్ రిజర్వ్ మహిళ, 20వ వార్డు బీసీ, 21వ వార్డు జనరల్, 22వ వార్డు బీసీ మహిళ, 23వ వార్డు బీసీ మహిళకు రిజర్వ్ అయ్యాయి. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు విడుదల కావడంతో రాజకీయపార్టీల్లోని ఆశావాహులు పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. మొత్తం 28030 మంది ఓటర్లు పోటీలో నిలిచే అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు.

## మున్సిపాలిటీ సమరానికి సై



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో వార్డులు, చైర్మన్ పదవి రిజర్వేషన్లు ఖరారు కావడంతో మున్సిపాలిటీలో సమరం సై అంటుంది. 20 వార్డులు, 40 పోలింగ్ కేంద్రాలు, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాలెట్ పద్ధతిలో ఓటర్లు పోలింగ్‌కు సిద్ధం అయింది. తేదీ ఒకటి ప్రకటించాల్సి ఉంది. దీంతో ఓటర్లు 18 ,666 ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేందుకు తహతహలాడుతున్నారు. వార్డుల్లో గత కొన్ని రోజులుగా మున్సిపాలిటీలో జనరల్ కానీ. బీసీ జనరల్ కానీ అయ్యే అవకాశం ఉన్నట్లు చర్చలు జరగడంతో ఆశావహులు ఉత్సాహంతో ఉన్నారు. శనివారం సాయంత్రం ఎస్టీ జనరల్ అయినట్లు ప్రకటన రావడంతో ఆశావహులు నిరుత్సాహంలో ఉన్నారు. తీరా పలువురు పార్టీల వారు నగదు ప్రజాబలం ఉన్నవారిని వేటలో ఉన్నారు. ఎస్టీ జనరల్ కావడంతో బలమైన నాయకుడు నగదు అన్ని విధాల బలం ఉన్న నాయకుల కోసం వేట ప్రారంభించారు. ఎస్టీ జనరల్ కావడంతో అందరితోపు తండాలవైపు మళ్ళింది. ప్రత్యేకంగా మండల పరిధిలోని ఏడు పంచాయతీలు మున్సిపాలిటీలో విలీనం కాగా ప్రధానమైన పార్టీల చూపు హనుమ తండా, లక్ష్మ తండా, వాచానాయక్ తండ, జిడిపి పల్లి, ఖాన్ ఖాన్ పేట కిష్టయ్య బంజారా ఎస్టి సామాజిక వర్గాల్లో అధికంగా నగదు ప్రజాబలం కలిగిన వారిని ప్రధాన పార్టీల వారు వేట ప్రారంభించారు. రిజర్వేషన్ ఎస్టీ జనరల్ కు కావడంతో ఆశావాహులు నిరాశలో పడ్డారు. వార్డులు రిజర్వేషన్లు చైర్మన్ రిజర్వేషన్లు అన్ని పూర్తి కావడంతో మున్సిపాలిటీ సంబరానికి ప్రధాన పార్టీలు తో సహా వామపక్షాలు తదితర పార్టీలు అన్ని సమరానికి సై అంటూ సిద్ధమయ్యాయి.

## ఇల్లందు మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు

**-ఛైర్‌పర్సన్ పదవి బిసి మహిళకు..**




**ప్రజాపక్షం/ఇల్లందు:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల మేరకు పూర్తి పారదర్శకాలు, నిబంధనల మేరకు పూర్తి పారదర్శకతతో ఈ ప్రక్రియను నిర్వహించినున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియను కొనసాగినట్లు తెలిపారు. ఇల్లందు మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులు ఉండగా, వాటిలో షెడ్యూల్డ్ ట్రైబ్స్(ఎస్టీ)కు 2 వార్డులు, షెడ్యూల్డ్ క్యాస్ట్(ఎస్సీ)కు 4 వార్డులు, బ్యాక్ వర్డ క్లాసెస్(బీసీ)కు 6 వార్డులు, సాధారణ మహిలలకు 6 వార్డులు, ఆన్‌రిజర్డ్వ కేటగిరీలో 6 వార్డులు కేటాయించినట్లు తెలిపారు.

## బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి



**ప్రజాపక్షం/ బోనకల్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎంజిల్లా నాయకులు, వ్యవసాయ, కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పని పేరును కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి జిరామ్‌జి పేరును చేర్చాలని పార్లమెంట్‌లో బిల్లు తెచ్చారని, ఇలా పేరు మార్చడమే కాకుండా సిపిఎం పోరాట ఫలితంగా తెచ్చుకున్న ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో సిపిఎం చూస్తూ ఊరుకోదని, దీనిపై వ్యతిరేక ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు నోముల పుల్లయ్య, కొమ్ము కమలమ్మ, ఉప్పర శ్రీను, కూచిపూడి మురళీ, సూర్యప్రకాశ్‌రావు, కోట వెంకటి, పిక్కల సీతారాములు, కర్లకుంట ముత్తయ్య, చేపూరి వెంకటేశ్వర్లు, ముంగి వెంకన్న కొంగర భూషయ్య, కొమ్మినేని సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-సైడ్‌డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని తొమ్మిదవ డివిజన్ రోటరీనగర్‌లో రూ. 35 లక్షలతో నిర్మించనున్న సిసి డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని కొత్తగా చూసిన వారు చాలా మార్పులు వచ్చినట్లు గమనిస్తున్నారన్నారు. పారిశుధ్యం మెరుగైందని కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు కార్పొరేటర్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనులు నాలుగు కాలాలు ఉపయోగపడేవిధంగా నాణ్యతతో నిర్మించాలన్నారు. నగరంలో ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు స్థానిక కార్పొరేటర్లు బాధ్యత తీసుకోవాలని, నష్టపోతున్న పేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు, స్థలాలు ఇస్తామని మంత్రి తెలిపారు. టిడిఆర్ విధానం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో కూడా అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టామన్నారు. రోడ్డు విస్తరణ వల్ల వ్యాపారాలు పెరుగుతాయని మన ఆస్తులకు విలువ వస్తుందన్నారు. ఫుట్‌పాత్ పనులు పూర్తి చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను ఒప్పించి విస్తరణ పనులు చేపట్టాలన్నారు. నగరంలో చేపట్టిన రోప్‌వే, వెలుగుమట్ల అర్బన్ పార్కు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. లకారం నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని వీటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, అధికారులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది సభను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/పెనుబల్లి:** భారత కమ్యూనిస్టు పార్టీ భారత దేశం లో ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖమ్మం లో నేడు భారీ బహిరంగ సభ జరనున్నదని సభను జయప్రదం చేయడానికి పార్టీ సభ్యులు, కార్యకర్తలు, వామపక్ష అభిమానులు వేలాదిగా తరలి వెళ్లాలని సీపీఐ పెనుబల్లి మండల సమితి పిలుపునిస్తుందని సీపీఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత గడ్డపై సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్మించిందని, భూపోరాటాలు, కార్మిక ఉద్యమాలు, విద్యార్థి, యువజన, మహిళా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్ట మొదటి పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ అని దేశ ప్రజల పక్షాన అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి వ్యూహరచన చేసి పోరాటాలు నిర్మించిన పార్టీ సిపిఐ అని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ పోరాటాల గడ్డ ఖమ్మంలో నేడు జరగనుందని, ఈ సభకు దేశ, విదేశాల నేతలు హాజరవుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. చారిత్రాత్మక సభకు వేలాదిగా తరలి వెళ్లి జయప్రదం చేయాలని కోరారు.

# ఖమ్మం బహిరంగ సభను జయప్రదం చేద్దాం



**ప్రజాపక్షం/చింతకాని :** ఆదివారం ఖమ్మంలో జరగనున్న సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు భారీ ప్రదర్శన, బహిరంగ సభ చరిత్రలో సృష్టించనుందని చింతకాని మండలం నుంచి పార్టీ శ్రేణులు అభిమానులు భారీగా తరలిరావాలని సిపిఐ చింతకాని మండల కార్యదర్శి దూసరి గోపాలరావు పిలుపునిచ్చారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టమని, మళ్లీ అలాంటి రోజు తిరిగి రాబోదన్నారు. జీవితాంతం గుర్తుండే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మధ్యాహ్నం జరిగే ప్రదర్శనకు కార్యకర్తలు సకాలంలో చేరుకోవాలన్నారు. చింతకాని మండలంల నుంచి ఇంటికొకరు చొప్పున తరలిరాలన్నారు. వందేళ్ల చరిత్ర గల కమ్యునిస్టు పార్టీ ఉద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చేలా మండలం నుంచి కదంతొక్కాలని కోరారు.

# ప్రజా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయండి




**-కొత్తగూడెంలో బెలూన్లు ఎగురవేసిన సిపిఐ శ్రేణులు**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతాల ముగింపు సందర్భంగా ఖమ్మంలో జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెం సిపిఐ శాఖ ఆధ్వర్యంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ శ్రేణులు బెలూన్లు ఎగురవేశారు. ఈ సందర్భంగా జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆదివారం ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ ప్రజా ప్రదర్శనతో పాటు బహిరంగ సభ ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సిపిఐ సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. వందేళ్ల చరిత్రలో సిపిఐ అనేక పోరాటాలు సాగించిందన్నారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు పలు పోరాటాలకు నాయకత్వం వహించి ప్రజల పక్షాన నిలిచిందన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల స్ఫూర్తితో రాబోయే రోజుల్లో బహుముఖ పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, వన్‌టౌన్ ఏరియా కార్యదర్శి వరదా నర్సింహారావు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హన్మంతరావు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాడుగుల నాగేశ్వరరావు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ జనరల్ మహిళ


**-వార్డుల రిజర్వేషన్ కేటాయింపు**




**ప్రజాపక్షం/వైరా:** మున్సిపాల్ రిజర్వేషన్‌లకు ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. వైరా మున్సిపాలిటీ జనరల్ మహిళగా కేటాయిస్తూ వారం ఆదేశాలు జారీ చేశారు. 20 వార్డుల రిజర్వేషన్లు కూడా ప్రకటించారు. రిజర్వేషన్‌లు ఈ విధంగా ఉన్నాయి. 1వ వార్డు ఎస్సీ, 2వ వార్డు జనరల్ ఉమెన్, 3వ వార్డు జనరల్, 4వ వార్డు ఎస్సీ ఉమెన్, వార్డు జనరల్, వార్డు జనరల్ ఉమెన్, 7వ వార్డు ఎస్సీ, 8వ వార్డు జనరల్, 9వ వార్డు బిసి, 10వ వార్డు ఎస్సీ, 11వ వార్డు జనరల్, 12వ వార్డు జనరల్ ఉమెన్, 13వ వార్డు జనరల్ ఉమెన్, 14వ వార్డు ఎస్టీ, 15వ వార్డు జనరల్ ఉమెన్, 16వ వార్డు బిసి, 17వ వార్డు బిసి ఉమెన్, 18వ వార్డు బిసి ఉమెన్, 19వ వార్డు ఉమెన్, 20వ వార్డు ఎస్సీ ఉమెన్.

# లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

**-జిల్లా ఇంచార్జి కలెక్టర్ శ్రీజ**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డుల్లో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డుల్లో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి, మధిర, ఏదులాపురం, వైరా, కల్లూరు మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్సి, ఎస్టి, బిసి, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సెక్షన్ డిటి అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండా

**ప్రజాపక్షం/కల్లూరు:** కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు అన్నారు. కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో వేము రాంబాబు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కమ్యూనిస్టు లేనని పేర్కొన్నారు. నిరంతరం వారి వెంట ఉంటూ వారికి వేతనాలు, సంక్షేమం కోసం జీవోలు పెరుగుదల బీమా తదితర సంక్షేమాల కోసం పోరాటం చేసేది ఎర్రజెండా అని వివరించారు. శ్రమకు తగిన వేతనం లభించేలా దసల వారి ఆందోళనలకు కమ్యూనిస్టు పార్టీలు సిద్ధమవుతున్నాయని అనేక పోరాటాలు చేస్తున్నాయని వారు అన్నారు. పలు రంగాలలో పనిచేస్తున్న వారందరికీ అండగా ఉంటున్నది సిపిఐ, ఏఐటీయూసీ అని అన్నారు. ఆదివారం జరిగే సిపిఐ వందేళ్ళ ముగింపు సభను కార్మికులు కర్షకులు జయప్రదం చేయాలని కోరారు. శనివారం జరిగిన ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు, పలు రంగాలలో పనిచేస్తున్న పాఠశాల స్వీపర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపాలిటీ కార్మికులు, ఓడల కృష్ణమూర్తి, వజేర్మియా, పాగా సత్యవతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ద్వారా రైతులకు చేయూత




**-హార్వెస్టర్‌ను పంపిణీ చేసిన డిసిసిబి సిఈవో**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సహకార సంఘాల ద్వారా రైతులకు చేయూతనందిస్తున్నట్లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె . వెంకట ఆదిత్య తెలిపారు. శనివారం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం సహకార సంఘం వద్ద దీర్ఘకాలిక రుణం క్రింద రైతు యాసా పుల్లయ్యకు హార్వెస్టర్‌ను డిసిసిబి ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎన్. వెంకట ఆదిత్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయానికి ఉపయోగపడే యంత్రాల కొనుగోలుకు రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిఎం వసంతరావు, ఏజిఎం ప్రవీణ్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ పి. ఇందు, సొసైటీ మాజీ అధ్యక్షులు రావూరి సైదబాబు, మాజీ ఉపాధ్యక్షులు రావెళ్ల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జి. ప్రవీణ్‌కుమార్, సంఘం కార్యదర్శి ఐతగాని తిరుపతిరావు, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు

**- చైర్మన్‌గా ఎస్‌సీ మహిళకు కేటాయింపు**

**- ఎస్‌సీకి7, ఎస్‌టీకి3, బీసీకి6, జనరల్‌కు 16**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఎప్పుడెప్పుడా...అని ఎదురుచూస్తున్న ఏదులాపురంమున్సిపాలిటీ రిజర్వేషన్లు శనివారం ఖరారయ్యాయి. 32వార్డులకు గాను 7ఎస్‌సీ, 3 ఎస్‌టీ, 6 బీసీ, 16జనరల్ స్థానాలతో పాటు ఎస్‌సీ మహిళను చైర్మన్‌గా కేటాయించారు. 1వ వార్డు ఎస్‌సీ, 2వ వార్డు జనరల్(మహిళ), 3వ వార్డు బీసీ (మహిళ), 4వ వార్డు జనరల్(మహిళ), 5వ వార్డు జనరల్, 6వ వార్డు జనరల్(మహిళ), 7వ వార్డు జనరల్, 8వ వార్డు బీసీ(మహిళ), 9వ వార్డు ఎస్‌సీ, 10వ వార్డు ఎస్‌సీ, 12వ వార్డు బీసీ, 13వ వార్డు బీసీ, 14 జనరల్, 15వ వార్డు జనరల్(మహిళ), 16 ఎస్‌సీ, 17 ఎస్‌సీ(మహిళ), 18వ వార్డు జనరల్(మహిళ), 19వ వార్డు బీసీ(మహిళ), 20 బీసీ, 21వ వార్డు ఎస్‌సీ(మహిళ), 22వ వార్డు జనరల్, 23వ వార్డు ఎస్‌సీ(మహిళ), 24వ వార్డు ఎస్‌టీ, 25వ వార్డు జనరల్, 26వ వార్డు ఎస్‌టీ(మహిళ), 27వ వార్డు ఎస్‌టీ, 28వ వార్డు జనరల్, 29వ వార్డు జనరల్(మహిళ), 30వ వార్డు జనరల్(మహిళ), 31వ వార్డు జనరల్(మహిళ), 32వ వార్డు జనరల్గా అధికారులు కేటాయించారు. కాగా ఇప్పుడు చైర్మన్‌గా జనరల్ మహిళను కేటాయించడంపై తొలి పీఠాన్ని ఎవరు అధిరోహిస్తారనే ఉత్కంఠ అప్పుడే ప్రారంభమయ్యింది. అలాగే వచ్చిన రిజర్వేషన్ల ప్రకారం పోటీకి రాజకీయ పార్టీ సిద్ధమవుతున్నాయి. పోటీ చేయదలుచుకున్న వారు రిజర్వేషన్లతో కొంత అసంతృప్తికి లోనయ్యారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఏర్పాట్ల దృశ్యమాలిక




































## మీడియా అకాడమీ ఛైర్మన్‌కు ఘన స్వాగతం

### -పుష్పగుచ్ఛంతో స్వాగతించిన టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు



**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో పాల్గొనేందుకు ఖమ్మం వచ్చిన మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డికి టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు ఘన స్వాగతం పలికారు. శనివారం ఖమ్మం గిరిప్రసాద్ భవనం వద్ద మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా కమిటీల నాయకులు, పలువురు జర్నలిస్టులు పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధనాచారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, చెరుకూరి గోపాలరావు, రాఘవరావు, రామారావు, రాము, వేదగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై ఆశావహుల్లో నిరాశ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీల నేతలు నాయకులు పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. శనివారం ప్రకటించిన వైరా మున్సిపాలిటీ చైర్మన్, వార్డుల రిజర్వేషన్లు ప్రకటించిన అనంతరం ఒక్కసారిగా ఎవరైతే పోటీ చేయాలనుకున్నారో ఆ పార్టీల అభ్యర్థులు పూర్తిగా నిరాశ చెందారు. అనుకూలంగా వార్డుల రిజర్వేషన్లు వస్తాయని ఎదురుచూసిన వారికి నిరాశ తప్పలేదు. ఉదయం నుండి 11 గంటల వరకు రిజర్వేషన్లు ప్రకటించేంత వరకు ఉన్నవారు ఒక్కసారిగా రిజర్వేషన్ల వివరాలు చూసి 20 వార్డుల్లో ఎవరికి అనుకూలంగా రిజర్వేషన్ రాకపోవడంతో ఆయా రాజకీయ పార్టీ నాయకులు పూర్తిగా నిరాశ చెందారు. బిసి రిజర్వేషన్‌పై ఆశలు పెట్టుకున్న వారికి నిరాశ ఎదురైంది. వైరా మున్సిపాలిటీని జనరల్ మహిళ చైర్మన్ అభ్యర్థిగా రిజర్వేషన్ ఖరారు కావడం, 20 వార్డుల్లో రిజర్వేషన్లు ఎవరికి అనుకూలంగా రాకపోవడంతో రాజకీయ నాయకులు ఢీలాపడ్డారు.

## గ్రామీణ రహదారులు చెత్తమయం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో రహదారుల ఇరువైపుల చెత్త దర్శనమిస్తుంది. ఎక్కడి కక్కడే ఎక్కడ పడితే అక్కడే చెత్త రోడ్లు ఇరువైపులా కూడా చెత్తతో పారిశుధ్యం లోపించి ఉంది. మండల పరిధిలోని పెద్ద కోరుకొండి, పోచవరం, చిన్న కోరుకొండి, తెలగవరం, మర్లపాడు, వెన్నవల్లి, చెన్నూరు తదితర గ్రామాలలో వీధులు శుభ్రంగా లేకపోవడం వలన దుర్వాసనతో ప్రయాణికులు, ప్రజలు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద కోరుకొండి లోని కోళ్లు, కుక్కలు, గేద దూడల, కళేబరాలు పడవేయడంతో కాలుష్యం కలుషితం కావడంతో దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు పడుతున్నట్లు తెలుపుతున్నారు. ఇదేమని గ్రామపంచాయతీ కార్యదర్శులను వివరణ కోరగా సర్పంచులకు తెలియపరచండి.. చెప్పండి అంటూ సమాధానం నిర్లక్ష్యంగా చెబుతున్నారు. పారిశుధ్ద్య పర్యవేక్షణలో కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటూ ప్రజలు ఆరోపిస్తూ నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు. ఆయా గ్రామాలలో ఎక్కడి చెత్త అక్కడే పారిశుధ్యం లోపం ఫాగింగ్ నిర్వహణలో నిర్లక్ష్యం దోమలు పెరుగుతున్న పట్టించుకోకపోవడంతో కార్యదర్శులపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. పారిశుధ్య నిర్వహణలో నత్త నడక నడవడంతో పురవీధులు దుర్వాసన రావడం వలన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఈ విషయమై ఎంపీడీవోను వివరణ కోరగా.. గ్రామాల్లో పారిశుధ్యం లోపం లేకుండా సవరిస్తానని పారిశుద్ధ్యం పట్ల బాధ్యత కార్యదర్శులదేనని విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సర్పంచ్‌లకు సన్మానం




**ప్రజాపక్షం/కారేపల్లి:** సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక సర్పంచ్ మెదరి వీరప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి వివిధ గ్రామాల సర్పంచులు శనివారం హాజరయ్యారు. ఈకార్యక్రమానికి గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న హాజరయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను అజ్మీర వీరన్న శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్ మేదరిన వీరప్రతాప్, భాగ్యనగత్ తండ సర్పంచ్ బాణోత్ హిరీలాల్, చిన్నమడెంపల్లి సర్పంచ్ బానోత్ పద్మా రూప్లనాయక్, పాత కమలాపురం సర్పంచ్ తేజావత్ బాబురావు, మాజీ ఉప సర్పంచ్ గౌస్, చంద్రనాయక్, గంగరబోయిన మురళీ, క్రికెట్ కెప్టెన్లు తెలకలపల్లి శ్రీను, గుగులోత్ రాంబాబు, నాగి, తదితరులు పాల్గొన్నారు.

## నూనూగు మీసాల వయసు.. నునువెచ్చని నెత్తురు!

### -రైతాంగ సాయుధ పోరాటంలో గడలది చెక్కు చెదరని చరిత్ర
### -అలనాడు రజాకార్ల గుండెల్లో నిద్రపోయిన గడల సీతారామయ్య







**ప్రజాపక్షం/కొణిజర్ల :** నాడు ఆయనది నూనూగు మీసాల వయసు.. తల్లిదండ్రుల ఆలనా పాలనలో సరదాగా కాలం గడపాల్సిన చిరు ప్రాయం.. అయినా ఆ కుర్రాడు పోరు బాట పట్టాడు.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అడుగు వేశాడు.. రక్తం చిందినా సరే పోరు బాట వీడేది లేదని ప్రతినబూనాడు.. తెల్లవాళ్లు దేశాన్ని వదిలివెళ్లినా రజాకార్ల ఆగడాలేమిటని ప్రశ్నించాడు.. అంతే కాదు.. ఒకానొక దశలో రజాకార్ల గుండెల్లో నిద్రపోయాడు.. ఆయన మరెవరో కాదు.! జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న తనికెళ్ల గ్రామంలో పురుడుపోసుకున్న గడల సీతారామయ్య. ఎర్ర జెండాను భుజాన మోస్తూ రజాకార్లకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేస్తూ చరిత్రలో నిలిచిపోయిన కమ్యూనిస్టు శిఖరం గడల సీతారామయ్య.. రజాకార్ల ఉద్యమానికి పునాది తనికెళ్ల గ్రామం.. ఆ గ్రామంలో ఉద్యమానికి ఊపిరి పోసిందే గడల సీతారామయ్య.. నేడు భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఆ చారిత్రక యోధుడి గురించి తెలుసుకుందాం రండి.!

తెలంగాణ సంస్థానాన్ని ఏలుతున్న నైజాం పాలనను వ్యతిరేకిస్తున్న రోజులవి. తెలంగాణ సాయుధ పోరాటం కోసం గ్రామాల్లోని యువకులు తమ ప్రాణాలను కూడా బలిపెట్టి సమసమాజాన్ని స్థాపించాలని కలలుకన్నారు. అందులో భాగంగానే ఆనాడు నేటి కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో గడల కృష్ణయ్య, సీతమ్మగార్ల సంతానం మొత్తం సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగమయ్యారు. వీరిలో చిన్న కుమారుడైన గడల సీతారామయ్య అజ్ఞాతంలోకి వెళ్లి సాయుధ పోరాటాలు చేపట్టారు. మల్లెల వెంకటేశ్వరరావు దళంలో గడల సీతారామయ్యతోపాటు ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన తుళ్లూరు సీతారామయ్య, తులిశమ్మ దంపతులతోపాటు మరికొందరని కలుపుకొని అజ్ఞాతంలోకి వెళ్లారు. పగటిపూట అడవుల్లో తలదాచుకుంటూ రాత్రి సమయాల్లో ప్రజలతో సమావేశమై ప్రజలను చైతన్యపరిచేవాడు. ఉమ్మడి కమ్యూనిస్టుగా ఉన్నప్పుడు మహమ్మద్ రజబ్అలీ , పుచ్చలపల్లి సుందరయ్య, యాసా వెంకటలాలయ్య, పేరసాని అప్పయ్య, దొండపాటి వెంకయ్య, పిన్నం సత్యం, గడల రామకృష్ణయ్య, గడల సుబ్బయ్యలతో సమాలోచనలు జరిపేవాడు. పార్టీ అభివృద్ధి , రైతుకూలీల సమస్యల పరిష్కారానికి కృషిచేశాడు.

### సీతారామయ్యను అంగవస్త్రాలకింద దాచిన గిరిజన మహిళ...

ఒకసారి గడల సీతారామయ్య తనికెళ్ల శివారు బోడియాతండాలో ఉన్న సమాచారం అందుకున్న రజాకార్లు తండాను చుట్టిముట్టడించి తండాలోని ప్రతి ఇంటిని జల్లెడపట్టి వెతకడం ప్రారంభించారు. తండాలోని ఓ గిరిజన మహిళ తన అంగవస్త్రాల కింద సీతారామయ్యను దాచిపెట్టి ఆయనను దొరకకుండా చేసింది. దీనిని బట్టి ప్రజల్లో ఆయనకున్న ప్రేమ ఎలాంటిదో అర్థమవుతుంది. 1976 సంవత్సరంలో ఇప్పటి కొణిజర్ల మండలంలోని బస్వాపురం గ్రామంలో కాంగ్రెస్, సీపీఐ ఇరు వర్గాల ఘర్షణల కాంగ్రెస్ పార్టీకి చెందిన పాసంగులపాటి కోటయ్య అనే కార్యకర్త మరణించాడు. అయితే ఈ కేసుకు సంబంధం లేని కొణిజర్లకు చెందిన దొండపాటి వెంకయ్యను కేసులో ముద్దాయిగా చేర్చడంతో సీతారామయ్యకు తోబుట్టువుగా ఉన్న దొండపాటి వెంకయ్యను కొద్ది రోజుల పాటు ఇంట్లో ఉంచుకుని హైకోర్టులో బెయిల్ కోసం కూడా ప్రయత్నించాడు. ఉద్యమంలో పని చేస్తూనే సీతారామయ్య పార్టీ విస్తరణ కోసం అహర్నిశలు కృషి చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీని జిల్లా వ్యాప్తంగా విస్తరింపచేయాలనే లక్ష్యంతో సీతారామయ్య పని చేశారు. తాలూకా కార్యదర్శిగా ఉన్న సీతారామయ్య తనికెళ్లతో పాటు గణేశ్వరం , బురదరాఘువాపురం , పాపకొల్లు, జూలూరుపాడు, అశ్వాపురం, మణుగూరు, మల్లవరంతోపాటు జిల్లావ్యాప్తంగా ఎర్రజెండా ఎగురవేసి పార్టీస్థాపించి వారందరిని ఎర్రజెండా నీడకింద పని చేసేలా చేశారు. గడలసీతారామయ్యను పట్టుకున్న రజాకార్లు ఆయన్ను వీధుల గుండా ఈడ్చుకెళుతు గుర్రాలతో తొక్కించి కమ్యూనిస్టులకు సహకరించినవారికి ఇదేగతి పడుతుందని హెచ్చరించారు.


### అన్నంపెట్టిన యాసా మాణిక్యమ్మ..

రజాకార్లు కమ్యూనిస్టుల కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టిన సమయంలో తనికెళ్ల శివారు బోడియాతండా పరిసర ప్రాంతాల్లో తలదాచుకుంటున్న సమయంలో గడల సీతారామయ్య తోబుట్టిన చెల్లెలు యాసా మాణ్యిమ్మ తట్టలో వండిన అన్నంతోపాటు బియ్యం, పచ్చళ్లు తీసుకొని అర్థరాత్రి సమయాల్లో పొలాల్లో నడుచుకుంటు వారున్న చోటికెల్లి ఇచ్చేది. ఆవిధంగా మాణిక్యమ్మ కమ్యూనిస్టులకు సహాయపడింది. అలాగే తమ్ముడు సీతారామయ్య ఆచూకీ కోసం అన్న గడల ముత్తయ్యను పట్టుకెళ్లి రెండుచెట్ల మధ్యలో కాళ్లు చేతులను తాళ్లతో కట్టి చెట్లకు వేలాడదీసి చిత్రహింసలకు గురిచేశారు. ఆచూకీ చెప్పక పోవడంతో తుపాకీ మడిమతో డొక్కలో పొడిచి అతి కిరాతకంగా వ్యవహరించినా తమ్ముడిజాడ చెప్పని త్యాగం ముత్తయ్యది. గడల రామకృష్ణయ్య, గడల నర్సయ్య కుటుంబాలు సైతం కమ్యూనిస్టు పోరాటంలో పాలు పంచుకున్నాయి.

### తండ్రి బాటలోనే భాస్కరుడు..

గడల సీతారామయ్య తనయుడు గడల భాస్కర్‌రావు ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సిపిఐ పార్టీ అనుబంధ సంఘంలో పని చేశాడు. పదవీ విరమణ తర్వాత 2025 జూలై 07 న జరిగిన కొణిజర్ల మండల మహాసభలో ఆయనను మండల పార్టీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ పట్ల నిబ్బద్దత కనబరిచిన వ్యక్తి కావడంతో తొలి సారే మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం పార్టీ పట్ల ఆయనకున్న నిబద్దత తెలుస్తుంది. కాగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆయన సతీమణి గడల కళావతి భాస్కర్‌రావు ప్రథమ పౌరురాలిగా ఎన్నిక కావడం విశేషం.

## కొత్తగూడెం కార్పోరేషన్ రిజర్వేషన్ ఖరారు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్, ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం తెలిపారు. ఈ మేరకు ఐడిఓసి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షలో డ్రా పద్ధతిలో రిజర్వేషన్‌ను కేటాయించామన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ రిజర్వేషన్ : 60 వార్డులకు గానూ ఎస్‌టి11, ఎస్‌సి12, బిసి7, సాధారణ మహిళలకు30, అన్ రిజర్వ్డ్ కేటగిరీ 14 కేటాయించారు. అదేవిధంగా ఇల్లెందు మున్సిపాలిటీకి సంబంధించి 24 వార్డులకు గానూ ఎస్‌టి 2, ఎస్‌సి 4,బిసి 6, సాధారణ మహిళలు 6, రిజర్వ్ కానివి 6 కేటాయింపు కాగా, అశ్వారావుపేట మున్సిపాలిటీకి సంబంధించి 22 వార్డులకు గానూ ఎస్టి 3, ఎస్‌సి 4,బిసి4, సాధారణ మహిళలు6, రిజర్వ్ కానివి 5 డ్రా పద్ధతిలో కేటాయింపు జరిగిందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం బిసి డెడికేషన్ కమీషన్ నివేదికను అనుసరించి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, మున్సిపల్ కమీషనర్లు,, అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండాలో గ్రామ సభ

**ప్రజాపక్షం/కారేపల్లి:** మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీలో నూతనంగా ఎన్నికైన పాలక వర్గం శనివారం మొదటి గ్రామసభను నిర్వహించారు. భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్, పంచాయితీ సెక్రెటరీ అనిల్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించగా గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో విధి దీపాలు, ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి రోడ్ల సమస్యలకు సర్పంచ్‌గా ఎన్నికైన కొన్ని రోజులలోనే రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించి గ్రామస్తులకు రాకపోకలకు అనువుగా చేశానని, ముందు ముందు దానిని సిసి రోడ్డుగా మార్చి ప్రజలకు మంచి పాలన అందించడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామస్తులు తమ సమస్యలను, అంగన్వాడీ ఉద్యోగులు, శాశ్వత అంగన్వాడీ భవనాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తమకు కావలసినటువంటి పలు సమస్యలకు వినతి పత్రాలను అందజేశారు. అలాగే పలు సమస్యలను చర్చించి వాటికి తీర్మానాలు చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల జిపిఓబి సుమతి, వార్డు మెంబర్లు , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లావుడియా ఈర్యానాయక్, మాజీ ఎంపిటిసి బానోత్ రామచందర్, గుగులోత్ బాబు, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ప్రవాహాన్ని మళ్లించి ఇసుక దోపిడీ..!

**- డీ సిల్టింగ్ పేరుతో బహిరంగ అక్రమాలు**





**ప్రజాపక్షం/చర్ల :** మండల పరిధిలోని కుదునూరు గ్రామ సమీపంలోని గోదావరి నదిలో డీసిల్టింగ్ పేరుతో జరుగుతున్న ఇసుక రవాణా చట్ట ఉల్లంఘనకు పాల్పడుతోంది. టిజి ఎండిసి ఆధ్వర్యంలో గిరిజన మహిళా సొసైటీ పేరిట చేస్తున్న బినామీ ఇసుక రేజింగ్ కాంట్రాక్టర్లు భారీ యంత్రాలతో గోదావరి నది సహజ ప్రవాహాన్ని మళ్లిస్తూ అక్రమ తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఎల్లువెత్తుతున్నాయి. కుదునూరు ప్రాంతంలో గోదావరి  య నదిలో డి సిల్టింగ్ పేరుతో ఇసుక రవాణా సాగుతోంది. అయితే తెలంగాణ రాష్ట్ర సాండ్ మైనింగ్ రూల్స్ 2015 ప్రకారం నది సహజ ప్రవాహానికి ఎటువంటి భంగం వాటిల్ల రాదనే నిబంధనలు ఉన్నాయి. అయినప్పటికీ నది ప్రవాహాన్ని మళ్లించి ఇసుక తవ్వకాలు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సబ్ స్టైనబుల్ సాండ్ మైనింగ్ మేనేజ్మెంట్ నిబంధనల 2016 ప్రకారం స్పష్టంగా నదీ ప్రవాహం ఉన్న స్థితిలోనే తవ్వకాలు జరపాలని ఉన్నది. కానీ గోదావరి నీటి మళ్లించి, ఎండబెట్టిన ప్రాంతాల్లో భారీ యంత్రాలతో ఇసుకను తోడేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, పర్యావరణశాఖ ఇచ్చే అనుమతుల్లో కూడా నది దిశను మార్చడం, ప్రవాహాన్ని అడ్డుకోవడం వంటివి చేయరాదని ఉంది. ఇలాంటి చర్యలు ఎన్విరానమెంటల్ ప్రొటక్షన్ యాక్ట్ 1986 ప్రకారం పర్యావరణ అనుమతుల ఉల్లంఘనగానే పరిగణించబడుతోంది. గోదావరి నది నీటి ప్రవాహాన్ని మళ్లించడం తప్పని అన్ని నిబంధనలు చెబుతున్నప్పటికీ రేజింగ్ కాంట్రాక్టర్లు,వాటి ఆగడాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇసుక ర్యాంపుల ప్రారంభానికి ముందు డిస్టిక్ లెవల్ సాండ్ కమిటి కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిబంధనలను తుంగలో తొక్కిన అక్రమార్కులపై జిల్లా కలెక్టర్  చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు దండులా కదలనున్న ప్రజానీకం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** నేడు ఖమ్మంలో జరగనున్న సిపిఐ 100 ఏండ్ల శత వంసత ముగింపు బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి ప్రజానీకం దండులా కదలనున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు. సత్తుపల్లి పట్టణం, మండలంతో పాటు వేంసూరు, పెనుబల్లి, తల్లాడ, కల్లూరు మండలాల నుండి సుమారు 4 నుండి 5 వేల మంది ఈ బహిరంగ సభకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. సిపిఐ 100 ఏళ్ళ సుదీర్ఘ ప్రస్థానంలో, అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి ఎందరో అమరవీరుల రక్తతర్పణంతో అనేక చట్టాలు, హక్కులు సాధించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. అలనాటి అమరవీరుల స్ఫూర్తితో ఈ బహిరంగ సభ ఖమ్మంలో లక్షల మందితో జరుగుతుందని ఈ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు  దండు తెలిపారు. అంతే కాకుండా 40 దేశాల ప్రతినిధులు హాజరై సౌహార్ధ ఉపన్యాసం చేస్తారన్నారు. నేడు దేశంలో జరుగుతున్న మోడీ ప్రభుత్వం ఆవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో ప్రజా పోరాటాలను సిద్ధం చేసేందుకు ఈ బహిరంగ సభ దోహదం చేస్తుందన్నారు. దేశం నలుమూలలల నుంచి కమ్యూనిస్టు యోధులు అనేకమంది హాజరవుతున్నారని ఈ బహిరంగ సభకు ప్రజల పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ  కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, సత్తుపల్లి పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, పట్టణ కమిటీ సభ్యులు కోలేటి వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం, వెంకన్న, రాము, రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీకి గ్రామీణ ప్రజలే బలం



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ప్రజా హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న పార్టీ ఒక్క సిపిఐ పార్టీ మాత్రమేనని సిపిఐ జిల్లా నాయకులు గార్లపాటి రామనాథం అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ఎప్పటికీ ప్రజలతోనే మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఎన్నో పార్టీలు పుట్టాయని అలాగే కాలగర్భంలో కలిసిపోయాయని కానీ ప్రజాదరణతో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే, కార్మిక విద్యార్థి రైతు మహిళ వ్యవసాయ కార్మిక యువజన, అనేక ప్రజా సంఘాల నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటలు నిర్వహించారు. ఈ దశాబ్ద కాలంలో దేశ సమైక్యత కోసం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్తార్పణంతో ప్రజల కోసం పోరాటలు నిర్వహించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలలో భూస్వాముల దొరల ఆగడాల నుండి ప్రజల విముక్తి కల్పించి, భూమిలేని పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా నేడు ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా చంద్రుగొండ నుండి ఐదు వందల మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొర్రా కేశవులు, జడ శ్రీను, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మాదారం పంచాయతీ కార్మికుల జీతాలు చెల్లింపు



**ప్రజాపక్షం/కారేపల్లి:** మండల పరిధిలోని మాదారం గ్రామ పంచాయితీలో నిరంతరం పారిశుద్ధ్య పనులు చేస్తూ నిస్వార్థ సేవలను అందిస్తున్న పంచాయితీ కార్మికులు జీతం చెల్లించడం జరిగిందని సర్పంచ్ ఉమా నరేష్ తెలిపారు.  ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల వేతనాలకు సంబంధించిన చెక్కులపై తొలి సంతకం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పంచాయితీలో పని చేస్తున్న కార్మికులు తమ యొక్క ఆర్ధిక పరిస్థితిన చూసిన వెంటనే చెల్లించినందుకు మల్టీ పర్పస్ వర్కర్లు తమ సర్పంచ్, ఉప సర్పంచ్ బానోత్ మంగాలాలుకి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ నాగేశ్వరరావు, బానోతు లాలు, అజ్మీర రమేష్, వెంకన్న, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో జాబ్‌మేళా



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ఐటీసీ, ప్రథమ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జూలూరుపాడు ఎంపీడీవో పురేటి అజయ్ సహకారంతో ఈనెల జనవరి 20 వ తారీఖున ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అజయ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండి 8, 9,10 ఇంటర్ ఐటిఐ డిగ్రీ డిప్లమో చదువుకున్న అభ్యర్థులకు హోటల్ మేనేజ్మెంట్ ఎలక్ట్రిషన్, సోలార్ బ్యూటిషన్ నర్సింగ్ మెకానికల్ డేటా ఎంట్రీ ఆపరేటర్ మొదలగు రంగాలలో ఉద్యోగాలు కలవు ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ అభ్యర్థులు జనవరి 20వ తారీఖున ఉదయం 10 గంటలకు జరిగేటువంటి ఈ జాబ్ మేళాకు తమ జిరాక్స్ సర్టిఫికెట్ తో హాజరయ్యి ఈఅవకాశాన్ని ఉపయోగించుకోగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల, చుట్టుపక్కల గ్రామ అభ్యర్థులందరూ ఉపయోగించుకోవాలని, సందేహాల కొరకు ఐటిసి,ప్రథం ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రాం 9177641543 నెంబర్ కి సంప్రదించగలరని ఎంపీడీఓ ఓ ప్రకటనలో తెలిపారు.

## టిపిటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల పరిధిలో గల ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల మర్కోడు, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల అనంతోగునందు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యారంగ అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే టిపిటిఎఫ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు దైనందిన విధులలో ఉపయోగపడే ముఖ్య సమాచారం, విద్యా సంబంధిత అంశాలు అవసరమైన తేదీలతో ఈ డైరీ క్యాలెండర్‌ను రూపొందించమని తెలిపారు. ఇది ప్రతి ఉపాధ్యాయుడికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యారంగ అభివృద్ధి కోసం టిపిటిఎఫ్ నిరంతరం పోరాటాం కొనసాగిస్తుందని స్పష్టం చేవారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోతు భోజ్య, ఈసం ముత్త య్య, కార్యవర్గ సభ్యులు లక్ష్మ య్య, బాలకృష్ణ, రవికుమార్, ముని, సోమేశ్వర రావు, లక్ష్మ ణ్, వీరభద్రం, శ్రీను, చిన్న, లాలయ్య, లక్ష్మీ నారాయణ, మమతా రాణి, భద్రమ్మ, లీలావతి, పద్మాబాయి, సమ్మక్క, రాంబాబు, లక్ష్మీ , రాంబాబు, అనుజ్ఞ జ్యోతి, లక్ష్మీ , తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలకు మెరుగైన వసతుల కల్పనకు కృషి



**ప్రజాపక్షం/కరకగూడెం:** విద్యే భవిష్యత్తు అని, ఆశ్రమ పాఠశాలకు మెరుగైన వసతుల కోసం కృషి చేస్తాం అని టీపీసీసీ సభ్యులు డాక్టర్ చం దా సంతోష్ కుమార్,  మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. శనివారం కొత్తగూడెం జిల్లా కరకగూడెం, చిరుమల్ల గ్రామ పంచాయతీలోనీ ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించిన అనంతరం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, వసతులను పరిశీలించి ఇంకా మెరుగైన మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు పెద్ద పీట వేస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వారు పేర్కొన్నారు.  పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో ఆశ్రమ పాఠశాల అభివృద్ధి కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొని విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని, సంబంధిత అధికారులకు ఐటిడిఏ పిఓ, జిల్లా కలెక్టర్ లకు అలాగే సంబంధిత శాఖ మంత్రిలకు స్వయంగా కలిసి నివేదిక అందించి మరింత అభివృద్ధి కొరకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోచిరుమల్ల సర్పంచ్ కొమరం సుగుణ వెంకటేశ్వర్లు, కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, మండల నాయకులు ఎర్ర సురేష్, చందా నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిదిలోని బుగ్గపాడు, రేగళ్ళపాడు గ్రామాల మధ్య  బుల్లెట్ బైక్ స్కిడ్ అయి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భీమడోలు మండలం గుండుగొలను గ్రామవాసి ఐకా మిథున్ సత్య, కొత్తగూడెం నివాసి రాజ్ కిరణ్ లు బీమడోలు నుంచి కొత్తగూడెం వెళ్తున్న క్రమంలో బుగ్గపాడు దాటిన తరువాత ప్రమాదానికి గురైంది. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన మిథున్ సత్యకు ప్రథమ చికిత్స అందించారు. కట్లు కట్టి, స్ప్లింటింగ్ చేసి, సికాలర్ పెట్టి, ఆక్సిజన్, సెలైన్, ఇంజక్షన్లు అందించి సత్తుపల్లి ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బందిని బుగ్గపాడు, రేగళ్ళపాడు గ్రామస్తులు ప్రయాణికులు, 108 సర్వీస్ ఖమ్మం జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ లు అభినందించారు.

# నేడు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

**- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు**
**- సిపిఐలో 300 మంది చేరిక**





**ప్రజాపక్షం/పాల్వంచ :** నేడు ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధి సీతారామపట్నంలో నామా నవీన్, పండు, మోహన్, ప్రసాద్‌ల నాయకత్వంలో 300 మంది ఎంఎల్ఏ కూనంనేని, జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధంల సమక్షంలో శుక్రవారం రాత్రి సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఏ కూనంనేని మాట్లాడుతూ భారత దేశంలో ఏపార్టీకి లేని చరిత్ర సిపిఐకి ఉన్నదన్నారు. భారత గడ్డపై వంద సంవత్సరాలు పూర్తి చేసుకొన్న పార్టీ సిపిఐదన్నారు. మరో వందేండ్లయినా ప్రజా మద్దతుతో మనగలుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకొంటామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారు ప్రజా సంఘాలలో బాద్యతలు తీసుకొని పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని సూచించారు. ఎంఎల్ఏ ఎన్నికలలో అత్యధిక మెజారిటీ ఇచ్చిన పాల్వంచ ప్రజల రుణం తీర్చుకొంటానని అన్నారు. కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. కొందరి కుట్రలో భాగంగా గత 20 సంవత్సరాలుగా పాల్వంచకు ఎన్నికలు జరగలేదని ఆరోపించారు. దీనితో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కొత్తగూడెం, సుజాతనగర్,పాల్వంచను కలిపి కార్పోరేషన్‌గా ఏర్పాటు చేశామని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుండి ఎక్కువ మొత్తంలో నిధులు వస్తాయన్నారు. త్వరలో జరిగే కార్పోరేషన్ ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిపించి పాల్వంచ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలని కోరారు. నేడు 5 లక్షల మందితో ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు సుమారు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు వస్తున్నారని చెప్పారు. ఊరు, వాడా, పల్లె, పట్టణం తేడా లేకుండా అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**- సిపిఐ సత్తా చాటాలి...**

కార్పోరేషన్ ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించి కొత్తగూడెం కార్పోరేషన్‌పై ఎర్రజెండా ఎగరేసి సిపిఐ సత్తా చాటాలని జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. ఖమ్మం పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహల్, జిల్లా నాయకులు బండి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు వి. జకరయ్య, లాల్ పాషా, ఆదినారాయణ, కే. ఆదాం, అల్లి వెంకటేశ్వర్లు, పగిడిపల్లి సంజీవరావు, కే. రామారావు, తంతెనపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్ బరిలో కొప్పురావూరి ప్రవళిక?





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ రేసులో ప్రముఖ వ్యాపారస్థులు కాంగ్రేస్ యువ నాయకుడు కొప్పురావూరి శబరినాధ్ సతీమణి విద్యావంతురాలు కొప్పురావూరి ప్రవళిక ఉన్నారు. కాంగ్రేస్ పార్టీలో చురుకైన నాయకత్వం లక్షనాలు కలిగిన కొప్పురావూరి శబరినాధ్ గడిచిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ విజయం కోసం ఎంతో శ్రమించి అందరితోకలిసి పార్టీ గెలుపు కోసం తనవంతు శ్రమించాడు. ఉప ముఖ్య మంత్రి భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణకు అత్యంత సన్నిహితుడిగా కొప్పురావూరి శబరినాధ్ కుటుంబం ఉంది. మున్సిపాల్ పరిధిలోని 12వ వార్డు బరిలో నిలబడటంతో పాటు చైర్మన్ రేస్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. కొప్పురావూరి ప్రవళిక ఇంజనీరింగ్ పూర్తి చేశారు. విద్యావంతురాలైన ప్రవళిక మున్సిపాల్ చైర్మన్ బరిలో ఉంటే అభివృద్ధి కూడా మరింత ముందుకు సాగుతుందని పలువురు తెలుపుతున్నారు. ప్రవళిక విద్యావంతురాలు కావడం పరిపాలనలో పట్టు సాధించగలరని నమ్మకం కూడా వినిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ కాంగ్రేస్ పెద్దలతో కొప్పురావూరి కుటుంబానికి ఉన్న సంబంధాలు విద్యా హోరతులు రాజకీయ ప్రాధాన్యత కూడా వారికి కలిసొచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

## నేటి సీఎం పర్యటను జయప్రదం చేయండి

**- మంత్రి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరునియోజకవర్గంలో నేడు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన చేయనున్నారని, విజయవంతం చేయాల్సిందిగా మంత్రి క్యాం ప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో కోరారు. కూసుమంచిలో 100పడకల ఆసుపత్రి, మద్దులపల్లిలో జేఎన్టీయూ కళాశాల, నర్సింగ్ కళాశాల, కొత్త వ్యవసాయమార్కెట్, అలాగే ము న్నేరు, పాలేరు లింక్ కెనాల్ పనులకు శంకుస్థాపనలు, ప్రాంభోత్సవాలు చేయనున్నారు. కావున ఆత్మకమిటీ, సీడీసీ, మార్కెట్ కమిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, దేవాలయ కమిటీ బాధ్యులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉదయం 10గంటల30 నిమిషాలలోపు చేరుకోవాలన్నారు.

## సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ బోనకల్ :** సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో 5లక్షల మందితో నిర్వహించే భారీ బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు, ఎఐకెఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు 40దేశాల ప్రతినిధులు హాజరవుతారన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్రోద్యమంలో అనేక నిసేధాజ్ఞలు ఎదుర్కొన్నామన్నారు. ఎన్నో విజయాలు సాధించి దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. సిపిఐ 100 సంవత్సరాలు ముగింపు ఉత్సవాలకు ప్రజలు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కర్‌రావు, మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, బోళ్ళ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా కేంద్ర గ్రంథాలయానికి సింగరేణి ఉద్యోగి పలు రకాల పుస్తకాలను వితరణగా శనివారం అందజేశారు. సింగరేణి కాలరీస్ కంపెనీ సెంట్రల్ వర్క్‌షాపు సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఆర్ రామశేషయ్య ఇంజనీరింగ్, నీట్, ఐఐటి, ఏఇఇ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా పుస్తకాలను అందుకున్న గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ పుస్తకాలను వితరణ చేసిన దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు మణి మృదుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దారులన్నీ ఖమ్మం వైపు..

**- నేడు సిపిఐ శతవసంత ఉత్సవ ముగింపు సభ**
**- జిల్లా నుండి 70వేల మంది - కవాతుకు సిద్ధమైన జనసేవాదళ్**




**ప్రజాపక్షం/కొత్తగూడెం :** సిపిఐ శతవసంత సంబురాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దారులన్నీ ఉద్యమం గుమ్మం ఖమ్మం వైపుకు చూస్తున్నాయి. ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి 15వేల వాహనాల్లో సుమారు 70వేల నుండి 1లక్ష మంది వరకు పయణమవుతున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల మండలం నుండి మొదలుకుని జిల్లా నలుమూలల నుండి వాహనాలు బయలుదేరనున్నాయి. ఇప్పటికే రూప్ మ్యాప్ సిద్ధమైంది. ఈ ఉత్సవానికి అన్ని వర్గాల, వయస్సుల ప్రజలు పెద్ద ఎత్తున తరులుతున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా పేదలు, కష్టజీవుల జెండా ఎర్రజెండా పండుగకు సంబురంలో పాల్పంపులు చేసుకునేందుకు రెట్టింపు ఉత్సాహంతో కదలనున్నారు.

**కవాతుకు సిద్ధమైన జనసేవా దళ్...**

జనసేవాదళ్ రెడ్‌షెర్ట్ వాలంటీర్లు, రెడ్ శారీ వాలంటీర్లు ఖమ్మం గుమ్మంలో కవాతు చేసేందుకు సిద్ధమయ్యారు. సుమారు పదివేల మందితో ఖమ్మం నగరంలో జరిగే కవాతు దేశ చరిత్రలో నిలిచిపోనుంది.సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగనుంది. సుమారు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## మధిర మున్సిపాలిటీకి రిజర్వేషన్ ఖరారు

**-చైర్‌పర్సన్ జనరల్ మహిళకు కేటాయింపు**
**- 12జనరల్, 4బిసి, 6 ఎస్సీ, 1ఎస్టీకి కేటాయింపు**




**ప్రజాపక్షం/మధిర :** త్వరలో జరుగనున్న మధిర మున్సిపాల్టీ ఎన్నికల్లో భాగంగా మధిర మున్సిపాలటీ చైర్మన్ పదవికి జనరల్ మహిళ రిజర్వేషన్‌ను ఖరారు చేస్తూ ప్రభుత్వం ప్రకటించింది. మధిర మున్సిపాల్టీలో 22 వార్డులకు గాను 12 జనరల్, 4బిసి, 6 ఎస్సీ, 1ఎస్టీకి రిజర్వేషన్లు ప్రకటించారు. 1వ వార్డు జనరల్ మహిళ, 2వ వార్డు ఎస్టీ జనరల్, 3వ వార్డు ఎస్సీ జనరల్, 4వ వారర్డు జనరల్ మహిళ, 5వ వార్డు ఎస్సీ మహిళ, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు జనరల్, 8వ వార్డు జనరల్, 9వ వార్డు ఎస్సీ మహిళ, 10వ వార్డు ఎస్సీ జనరల్, 11వ వార్డు జనరల్ మహిళ, 12వ వార్డు జనరల్ మహిళ, 13వ వార్డు బిసి మహిళ, 14వ వార్డు బిసి జనరల్, 15వ వార్డు బిసి మహిళ, 17వ వార్డు జనరల్, 18వ వార్డు జనరల్, 19వ వార్డు బిసి జనరల్, 20వ వార్డు ఎస్సీ మహిళ, 21వ వార్డు జనరల్ మహిళ, 22వ వార్డు ఎస్సీ జనరల్ స్థానాలకు కేటాయించారు. దీంతో ఆయా వార్డులో ఆశావాహులు పోటీ చేసేందుకు ఎన్నికల కసరత్తు మొదలు పెట్టారు. ప్రధానంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొని ఉండగా ఆయా పార్టీ క్యాడర్లు ఎవరికి టికెట్లు కేటాయించి గెలుపు గుర్రాలను బరిలో దించుతారో వేచి చూడాల్సుందే. మున్సిపల ఎన్నికల రిజర్వేషన్ల ప్రకటనతో మధిరలో ఎన్నికల హడావుడి మొదలైంది.

## ఉత్కంఠకు తెర

**- కార్పోరేషన్ డివిజన్‌లకు రిజర్వేషన్‌లు ఖరారు**

**ప్రజాపక్షం/పాల్వంచ :** ఉత్కంఠకు తెరదించుతూ కొత్తగూడెం కార్పోరేషన్‌లోని డివిజన్‌లో శనివారం డ్రా పద్ధతిలో జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ రిజర్వేషన్‌లు ఖరారు చేశారు. మొత్తం 60 డివిజన్‌లకు గాను ఎస్‌సి మహిళలకు 6, జనరల్ 6, మొత్తం 12, ఎస్‌టిలకు 11 మహిళలు 5, జనరల్ 6, బీసీలకు 7 మహిళలు 3, జనరల్ 4 స్థానాలను కేటాయించారు. అన్ రిజర్వ్‌డ్ జనరల్ మహిళలకు 16 స్థానాలు, జనరల్ 14 కేటాయించారు. ఎస్‌సి మహిళా విభాగంలో 12, 13, 15, 18, 27, 35 డివిజన్‌లను ఎస్‌సి జనరల్‌కు 17, 24, 26, 28,43, 47 డివిజన్‌లు, ఎస్‌టి మహిళలకు 9, 23, 31, 34, 52 జనరల్ కు 3, 19, 20, 32, 33, 48 డివిజన్‌లు, బిసి మహిళలకు 21, 46, 60, జనరల్‌కు 30, 53, 55, 59 లు, అన్ రిజర్వ్‌డ్ మహిళల విభాగంలో 1, 2, 4, 5, 7, 8, 10, 11, 16, 22, 36, 37, 41, 54, 56, 57లు కాగా జనరల్‌కు 6, 14, 25, 29, 38, 39, 40, 42, 44, 45, 49, 50, 51,58 డివిజన్‌లు ఖరారు చేశారు.

## ఓటమి భయంతోనే భట్టి కపట ప్రేమ



**ప్రజాపక్షం/మధిర:** మధిర మున్సిపాల్టీకి త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటమి భయంతోనే డిప్యూటీసిఎం మల్లు భట్టివిక్రమార్క మధిర పట్టణంపై కపట ప్రేమ చూపిస్తున్నారని మాజీ జెడ్పి చైర్మన్, బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు విమర్శించారు. శనివారం మధిర మున్సిపాల్టీ పరిధిలోని 19వ వార్డులో మార్నింగ్ వాక్‌లో భాగంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు పంచి వార్డులోని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ధ్వంసమైన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని, దీంతో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క గత రెండుమూడురోజులుగా మధిర పట్టణంలో పర్యటిస్తూ పలు అభివృద్ధి పనులకు హడావుడిగా శంకుస్థాపన చేశారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తున్నట్లు హడావుడి చేస్తున్నారని, దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో గతంలో మున్సిపాల్టీని అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌కే పట్టం కడుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పల్లపోతు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, బిక్కి కృష్ణప్రసాద్, వైవి.అప్పారావు, ధీరావత్ మాధవి, వంకాయలపాటి నాగేశ్వరరావు, కోతారి రాఘవరావు, ఐలూరి ఉమామహేశ్వర్‌రెడ్డి, ఆళ్ల నాగబాబు, కోన జగదీష్, అబ్బూరి రామన్, చీదిరాల రాంబాబు, పరిశ శ్రీనివాసావు, షేక్.జాన్‌సైదా, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు..